# నవతరం

నేటితరం కోసం...

హైదరాబాద్ | గురువారం, జనవరి 8, 2026 | సంపుటి:11 | సంచిక : 259 | పేజీలు: 8 | వెల : రూ.5




**14 జనవరి 9వ తేది నుండి ఆన్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు జారీ**

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి

- కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాలని విజ్ఞప్తి
- జీ-రామ్-జీ పథకం నిధుల వాటాపై వెసులుబాటు కల్పించాలని విన్నపం
- 60:40 నిష్పత్తితో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని వివరణ
- రాష్ట్రానికి కేంద్ర సహకారం కొనసాగించాలని కోరిన ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించిన ఆయన, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని ప్రధానంగా విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు పర్యటనను ముగించుకుని నేరుగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు, అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అమరావతిని

- మిగతా 2వ పేజీలో

## నీటిపై రాజకీయాలొద్దు..

- నీళ్లపై రాజకీయాలు చేయడం సరికాదు..
- గోదావరిలో పుష్కలంగా నీళ్లున్నాయి..
- గోదావరిలో మిగిలే నీళ్లతో రాయలసీమకు నీళ్లు ఇవ్వొచ్చు..
- గోదావరి నీళ్లు ఆంధ్రప్రదేశ్ వాడుకుంటే..
- శ్రీశైలం, సాగర్‌లో నీళ్లను తెలంగాణ కూడా వాడుకోవచ్చు..



2లో



2లో

## ఇందిరమ్మ సాహసం vs మోదీ నిస్సహాయత

- ట్రంప్ వ్యాఖ్యలతో చెలరేగిన రాజకీయ దుమారం
- పాత వీడియోతో మోదీపై రాహుల్ ఘాటు విమర్శలు
- 1971ను గుర్తు చేసిన రాహుల్
- కౌగిలింతల రాజకీయం ఫలితం ఇదేనా?
- పన్నుల మోతతో కాంగ్రెస్ దాడి



2లో

## రేవంత్‌రెడ్డి సోదరుడికి సిట్ నోటీసులు

- కొండల్‌రెడ్డి ఫోనూ ట్యాప్!
- నేడు కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని పిలుపు
- మరికొందరినీ విచారణకు పిలిచిన దర్యాప్తు అధికారి



2లో

## క్రమశిక్షణ, పట్టుదలతో ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్న లోకేశ్

- ప్రజలు ఏ నమ్మకంతో గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉందని వ్యాఖ్య
- పరువునష్టం కేసులో న్యాయం తన వైపు ఉందని, తప్పకుండా గెలుస్తానని ధీమా
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాఫిట్ లో నడవాలని మేం అందరం కోరుకుంటున్నామన్న మంత్రి
- ఫార్చ్యూన్-500 కంపెనీలకు 99 పైసలకే మొత్తం భూమి ఇస్తాం, తప్పేమిటని ప్రశ్న

# రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్ నుంచి

- రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇస్తాం
- మోడల్ కాలనీ ఇళ్ల ప్రారంభంలో పొంగులేటి
- నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు: ఉత్తమ్

హుజూర్‌నగర్:ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, పేదలకు అందిస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రూ.23 వేల కోట్లతో 23 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇళ్లు ఇస్తామని పేర్కొన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మాణంలో ఉన్న మోడల్ కాలనీ ఇళ్లను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం గులాబీ నేతలకు మాత్రమే ఇళ్లు ఇచ్చిందని ఆరోపించారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తోందన్నారు. పేదల కోసం ఇళ్లు కడితే కమీషన్లు రావనే ఆలోచనతోనే మాజీ సీఎం కేసీఆర్




2లో

# యూనివర్సిటీల భూములపై ప్రభుత్వం కన్ను

- విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శ
- యూనివర్సిటీ భూములతో రియల్ ఎస్టేట్ దందా ఆరోపణ
- వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల భూముల లాక్కోవడం
- హెచ్‌సీయూ అటవీ భూముల విధ్వంసంపై ఆగ్రహం
- చర్యలు ఆపకపోతే ఉద్యమం హెచ్చరిక

తెలంగాణలో విద్యా వ్యవస్థపై, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడి చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం విద్యను వ్యాపారంగా మార్చుతూ, యూనివర్సిటీల భూములను రియల్ ఎస్టేట్ దందాలకు బలి చేస్తోందని ట్విట్టర్ (ఎక్స్) వేదికగా మండిపడ్డారు. చదువులకు నిలయమైన విశ్వవిద్యాలయాలను

మిగతా 2లో



# చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోండి: వెనిజువెలాకు ట్రంప్ టీమ్ వార్నింగ్

- ఆగమ్యగోచరంగా వెనిజువెలా భవిష్యత్తు వెనిజువెలాను తానే నియంత్రిస్తున్నానన్న ట్రంప్
- చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని హుకుం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనిజువెలా దేశంపై తన ఆధిపత్యాన్ని చూపించాలని పట్టుదలతో ఉన్నారు. వెనిజువెలాలో ఇటీవల ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు బంధించి తీసుకువెళ్లాయి. ఆ తర్వాత డెల్సీ రోడ్రిగెజ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ట్రంప్ మాత్రం వెనిజువెలాను తానే నియంత్రిస్తున్నానని ప్రకటిస్తున్నారు. ఇప్పుడు ఆ దేశానికి చెందిన చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే కొన్ని షరతులు పాటించాలని అమెరికా డిమాండ్ చేస్తోందని ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం వెనిజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. అంతేకాదు, చమురు



# ఏఐసీసీ పరిశీలకుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి

- తమిళనాడు, పుదుచ్చేరికి కీలక బాధ్యతలు
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియామకం
- ఐదు రాష్ట్రాలకు ఏఐసీసీ పరిశీలకుల ఖరారు
- ప్రకటన చేసిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి
- జాతీయ స్థాయిలో ఉత్తమ్‌కు గుర్తింపు



# మేడారం భక్తులకు టోల్‌గేట్ భారం?



ములుగు, నవతరం: మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు టోల్ గేట్ లో చెల్లింపులు అదనపు భారం కానున్నాయా? 2026 జనవరి 28 నుంచి 31 వరకు కోట్లాది భక్తులు తరలివచ్చే క్రమంలో టోల్గేట్ల వద్ద వసూళ్ల కోసం వాహనాలను ఆపితే పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి, మేడారం జాతర సమయంలో టోల్ వసూళ్లను రద్దు చేయాలని మేడారం భక్తులు కోరుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ - విజయవాడ హైవేపై టోల్ ఫీజు రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం రాష్ట్రంలో కొత్త చర్చకు దారితీసింది. ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే వాహనదారులకు మాత్రమే ఈ వెసులుబాటు కోరడంపై సోషల్ మీడియాలో తెలంగాణ వాదుల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తాజాగా మీడియాతో మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు.తెలంగాణ కుంభ మేళాగా పిలుచుకునే మేడారం సమ్మక్క- సారలమ్మ మహాజాతర 2026 జనవరి 28 నుంచి 31 వరకు జరగనుంది. ఈ జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఊరటనిచ్చేలా టోల్ ఫీజు మినహాయింపును ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. సంక్రాంతికి ఏపీ వైపు వెళ్లే వారికే కాదు, మన తెలం గాణ గడ్డపై జరిగే అతిపెద్ద జాతర మేడారానికి వెళ్లే భక్తుల కోసం కూడా టోల్ ఫీజు మినహాయింపుపై కసరత్తు చేస్తున్నాం' అని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఒక ప్రాంతానికే కాకుండా రాష్ట్రంలోని ప్రయాణికులందరి సౌకర్యాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుందని ఆయన వివరించారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాలన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్‌హెచ్‌ఏఐ పరిధిలోకి వస్తాయని మంత్రి గుర్తు చేశారు. అందుకే పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశామని, ఇందులో ఎలాంటి రాజకీయ వివక్ష లేదని ఆయన పేర్కొన్నారు. కేవలం కొన్ని వర్గాల ప్రజలను ఉద్దేశించే ఈ నిర్ణయం తీసుకున్నామన్న సోషల్ మీడియా ప్రచారాల ను తాము పట్టించుకోమని, తమ లక్ష్యం ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించడ మేనని తేల్చి చెప్పారు. ఈ ఏడాది జనవరి 28 నుంచి ప్రారంభం కానున్న మేడారం జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించి, ఏర్పాట్లు చేస్తోంది. మేడారం భక్తులకు తాగు నీరు, రవాణా, పారిశుధ్యం, భద్రత విషయంలో ఎక్కడా లోటు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశించారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో టోల్ ఫీజు మినహాయింపు కూడా అమలైతే.. ప్రైవేటు వాహనాల్లో వచ్చే లక్షలాది మంది భక్తులకు ఆర్థికంగా పెద్ద ఊరట లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో? చూడాలి మరి.

## మతిలేని సర్కార్ల చేతిలో అన్యాయమవుతున్న మేడ్చల్ నియోజకవర్గ రైతులు

### బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి





హైదరాబాద్, నవతరం: రైతుల ఆదాయాన్ని గొప్పగా మెరుగుపర్చకపోతే అంతరించే ఉపాధి జాబితాలో వ్యవసాయం కూడా చేరిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి. బుధవారం పూడూరు ఆదర్శ రైతు సంఘాన్ని ఎల్లంపేట మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ తో కలిసి సందర్శించిన ఆయన మాట్లాడుతూ.. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి నిజాయితీతో కృషి చేస్తున్న నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంలో అసమర్థ ప్రభుత్వాలు శాపంగా మారాయి. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని పూడూరు రైతు సొసైటీకి కేంద్ర ప్రభుత్వం 5 కోట్ల కేటాయించిన నిధులతో షెడ్లు, పలు ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాలు, కోల్డ్ స్టోరేజీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పటికీ భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ఆలస్యత్వం వలన ఈ యంత్రాలు తుప్పు పట్టే స్టేజికి చేరాయి. 4 సంవత్సరాలుగా యంత్రాలు నిరుపయోగంగా ఉన్నపటికీ ఆఖరికి విద్యుత్ బిల్లుల చెల్లింపు లేక విద్యుత్ ఆపివేసిన దుస్థితి దాపురించింది. ఆస్తులను కాపాడుకోవడానికి రాజకీయాలను అడ్డుపెట్టుకుంటున్న నీచపు కుటుంబం మల్లారెడ్డిది. పూడూరు సొసైటీ పరిధిలో 750 మంది రైతుల్లో కేవలం 250 మందికి మాత్రమే రుణ మాఫీ జరిగింది. రైతు బంధు విషయంలో కూడా అనేక మంది రైతులకు అన్యాయం జరుగుతుంది. అన్నంపెట్టే రైతుకు వెన్నుముకగా నరేంద్ర మోదీ. ఇప్పటికే 90% సబ్సిడీతో యూరియా సరఫరా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. కష్టించి పనిచేసి పండించిన పంట ప్రతి గింజ వరకు మద్దతు ధరతో కొలుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇప్పటికే 5 కోట్ల రూపాయల మూలధనం అందించి గోడౌన్, యంత్రాలు, కోల్డ్ స్టోరేజీ వంటి సదుపాయాలు కల్పించిన కేంద్ర ప్రభుత్వం సభ్యులుగా ఉన్న రైతులు 2000 రూపాయలు పెట్టుబడి పెడితే 4000 రూపాయలు తిరిగి ఇస్తుంది.. రైతుల పంటలకు ప్రాసెసింగ్ ద్వారా విలువను జోడింపు కేంద్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బైండ్లకుమార్



సంగారెడ్డి, నవతరం: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని బిజెపి సంగారెడ్డి జిల్లా నాయకులు, టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో పటాన్చెరు ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నానని ఆయన అన్నారు.



## పేదలకు అండగా ప్రజాప్రభుత్వం

హైదరాబాద్, నవతరం: గత వారంలో కొంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ ఈ కుటుంబానికి ప్రభుత్వం నుండి రేషన్ కార్డు జరిచేయిస్తామని చేపిన సందర్బంగా వారికి రేషన్ కార్డు పత్రాన్ని ఇవ్వడం జరిగింది అదేవిదంగా కొంపల్లి డివిజన్ లో అర్హులైన కుటుంబాలకు తప్పనిసరిగా ప్రతి ప్రభుత్వ సంక్షమ పథకాని అందించే విదంగా కృషి చేస్తానని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజి ముదిరాజ్, షైక్ ఖదీర్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## ప్రాణం అన్నింటికంటే విలువైనది!

### ::: సంగం వెంకట పుల్లయ్య, ఎం.వి.ఐ

భద్రాచలం, జనవరి 7,నవతరం: రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో, కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులు మరియు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ప్రాణ నష్టం సంభవించడానికి అతివేగం, నిర్లక్ష్య ధోరణి మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడమే ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించాలనీ, మద్యం సేవించి వాహనం నడపకూడదనీ సూచించారు. రోడ్డు భద్రత అనేది ఒక్క వ్యక్తి బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని పాటించాల్సిన సామూహిక కర్తవ్యమని తెలిపారు. "వేగం కంటే ప్రాణం విలువైనది" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుండెల్లో నిలుపుకొని, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొనగా, దరఖాస్తుదారులు మరియు ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన పొందారు.

## అస్సాం చీఫ్ సెక్రటరీ కోత రవి ఐఏఎస్ గారికి స్వగ్రామం కోటపాడులో ఘన స్వాగతం

### అస్సాంలో చీఫ్ సెక్రటరీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి రాక

నవతరం: కోటపాడు:(సంతబొమ్మాలి):కోటపాడు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు, పరిసర గ్రామ ప్రజలు, చిన్ననాటి స్నేహితులు, విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోత మధు, కోత ధర్మారావు, కోత సతీష్,పాశీదలరామకృష్ణ, అట్టాడతిరుపతిరావు, మార్పు నాగ భూషణ,వాడ రేవు ప్రసాద్, అంద వరపు నాగేశ్వరరావు మరియు కోటపాడు బృందావనం యూత్, విద్యార్థులు పాల్గొన్నారు తన గ్రామానికి చెందిన ఒక అధికారి ఉన్నతమైన పదవులను ఉన్నప్పటికీ అందరిని ఆప్యాయతగా పలకరించి ప్రతి ఒక్కరిని తన మన భేదంలేకుండాకలుపుకునే మనస్తత్వం కలిగిన కోతరవి గారు నిజముగా అభినందనీయులు అని స్థానికులు ఆనందంతో తన రాకను ఒక పండుగ భావించి ఆనందించి ఆప్యాయతలను పంచుకున్నారు.


ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్

Plot No. 174 to 176, phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051. 9391221697

చదువుకునే పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం

బి. యన్. రెడ్డి నగర్ ఫేజ్ - 1 ఐకాం ఎదురుగా చర్లపల్లిలో 1996 సం॥లో "ద హోంఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్" అనే విద్యార్థుల వసతి గృహము స్థాపించబడినది. ఈ సంస్థ నగరంలోని దాతల సహకారంతో నడుపబడుచున్నది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే బాగా చదువగలిగి ఉండి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేసేవారిని కూలీలుగా కార్మికులుగా మారకుండా సమాజానికి పనికివచ్చే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని. గ్రామీణ పేద విద్యార్థులకు హైదరాబాద్ నగరంలో ఉండి చదువగలిగే ఆర్థిక స్తోమత లేనివారికి వసతి, భోజనం, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు. బస్‌పాస్ మరియు పరీక్షఫీజులు కూడా చెల్లించి వారి భావి జీవితము అత్యున్న తంగా ఉండేలా తీర్చిదిద్దాలని మా ఆశయం.

ఇందులో అడ్మిషన్ పొందగలిగే విద్యార్థులకు కులము. మతము పట్టింపులు ఏమీ ఉండవు. ఇందులో చదువుకోదలచిన విద్యార్థులకు నగరంలో ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొంది ఉండవలెను మంచి మార్కులు వచ్చిన అనాథ విద్యార్థులకు తల్లి లేదా తండ్రి లేనివారికి గ్రామీణ పేద విద్యార్థులకు మేనేజ్‌మెంట్ తరవున కళాశాల యాజమాన్యంతో సంప్రదించి వీలైతే ఏదైనా మంచి కళాశాలలో ఫ్రీ అడ్మిషన్ ఇప్పించుటకు మా వంతు కృషి చేయగలము.

ఈ సంస్థ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇందులో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరి మన్ననల్ని పొందుచున్నారు సుమారు 400 మంది గత 29 సం॥లలో ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు

ఇందులో అడ్మిషన్ కోరకై విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి (ఇంటర్ 1. 2. ఏదైనా డిగ్రీ ఫస్ట్ ఇయర్‌వారు) దరఖాస్తుకు అర్హులు గ్రామీణ అనాథ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది తల్లి లేదా తండ్రి లేని నిరుపేద విద్యార్థులు. పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. విద్యార్థులు తమ మార్కులకు సంబంధించిన మెమా. అదే విధంగా బోనోఫైడ్ సర్టిఫికేట్స్ (ప్రస్తుతం చదువుతున్న కళాశాలకు సంబంధించినది). తల్లిదండ్రులు లేనిచో మరణ ధృవీకరణ పత్రము ఆదాయం సర్టిఫికేట్ (ఎం.ఆర్.ఓ. గారిచే ధృవీకరించబడినది అయి ఉండాలి). అన్ని సర్టిఫికేట్స్ యొక్కజిరాక్స్ కాపీలను మరియు రెండు పాస్‌పోర్టుసైజు ఫోటోలను పోంత చిరునామా కలిగిన స్టాంపులు అంటించి కవరును పోస్టు ద్వారాగాని. ఇమెయిల్ ద్వారాగాని. వాట్సప్ (9391221697) ద్వారాగాని. స్వయంగా గాని పైన ఉన్న చిరునామాకు వెంటనే పంపించగలరు. పూర్తి వివరాలకుపైన నెంబర్లకు సంప్రదించగలరు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

అడ్రస్ కొరకు SCAN చేయండి

మనవి : కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు చదువుకునే పదవతరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ప్రోత్సహించి మా హోం కు పంపించగలరు.

గమనిక: ఈ వసతి కేవలం బాలురుకు మాత్రమే

Bittu Digitals Aler - 8919441120



ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్ | THE HOME FOR ORPHAN STUDENTS

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.



పదవ తరగతి పై బడిన చదువుతున్న ఇంటర్మీడియట్/ఐ.టి.ఐ/ పాలిటెక్నిక్/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ పారా మెడికల్ కోర్సులు/ పి.జి కోర్సులు.

A golden Opportunity for Orphaned and underprivileged students studying Intermediate, ITI, Polytechnic, Degree, Engineering, Paramedical, or PG Courses after completing 10th class.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనాథ/ పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం.

Students Studying in Government or Private Colleges in Hyderabad are Eligible.

మానవత్వం సహృదయం గల దాతల హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్న సంస్థ. గత 30 సం॥లలో సుమారు 400 మంది విద్యార్థులు ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు.

With the support of kind-hearted and humanitarian donors, an organization is being run since last 30years about 400plus students studied and well setteled down happily in life.

బాలురకు మాత్రమే

ఉచిత వసతి, భోజనం, బస్‌పాస్, సౌకర్యాలతో

SCAN HERE For ADDRESS

ONLY FOR BOYS

Free Accommodation Free Meals Free Bus Pass Other Essential Facilities.

అడ్మిషన్ల కొరకు పైన పేర్కొన్న అడ్రస్ లో సంప్రదించగలరు.

For Addmissions Please Contact the Address Mentioned Above

Cell: 9391221697

# అట్టహాసంగా ప్రారంభమైన జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

### క్రీడల్లో గెలుపుఓటములు సహజం, క్రీడా స్ఫూర్తే ముఖ్యం : మంత్రి వాకాటి శ్రీహరి

### గెలుపులో ఆనందాన్ని, ఓటమిలో పాఠాలను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలి : మంత్రి సీతక్క







భద్రాద్రి కొత్తగూడెం, జనవరి7, నవతరం: 69వ జాతీయస్థాయి అండర్ఉ17 బాలుర కబడ్డీ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, కంది చారిటబుల్ ట్రస్ట్, మౌర్య టెక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి ఉ మత్స్య, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ తదితరులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకాటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మణుగూరు ప్రధాన కూడలి నుంచి సీఎం టార్చ్ ర్యాలీని మంత్రి వాకాటి శ్రీహరి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. జాతీయ కమిటీ పోటీల సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరి ని ఆకట్టుకుంది. అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి "ఈస్ట్ ఆర్ వెస్ట్ ఉ ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్ ఉ బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ క్రీడా సంభరం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు. కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ అని, మన మట్టిలో పుట్టిన ఈ ఆటలు మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటుతాయని అన్నారు. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే క్రీడ అని, గెలుపుఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దేశ చరిత్రలో తొలిసారిగా మారుమూల గిరిజన ప్రాంతమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు. ఈ పోటీల ద్వారా బయ్యారం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని తెలిపారు. వాజపేయి ప్రధానమంత్రి గా వున్న కాలంలో భారత్ఉపాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా "గెలుపుఉఓటములకన్నా మనసులు గెలుచుకొని రావాలి" అన్న సందేశాన్ని గుర్తు చేస్తూ, బయ్యారానికి వచ్చిన క్రీడాకారులు కూడా ఇక్కడి ప్రజల మనసులు గెలుచుకొని వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ.. జాతీయస్థాయి కబడ్డీ పోటీలను బయ్యారం గ్రామంలో నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్న కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం వారు సుమారు ఆరు నెలల పాటు శ్రమించి, ఏర్పాట్ల నుంచి ఆతిథ్యం వరకు సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపుఓటములను సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి తప్పిదాలతో ఓడిపోయినప్పుడు నిరాశ చెందకుండా, గెలుపు ఇచ్చే ఆనందాన్ని, ఓటమి ఇచ్చే పాఠాలను జీవితానికి తీసుకెళ్లాలని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మారుమూల గిరిజన ప్రాంతమైన బయ్యారంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం ఎంతో సంతోషకరమన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా జాతీయస్థాయి పోటీలను కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా సహకరిస్తోందన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... దేశం నలుమూలల నుంచి భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు వచ్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఇది మరచి పోలేని అనుభవంగా నిలుస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింతగా పెరుగుతుందని, క్రీడల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మ, క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్డే, సర్పంచ్ చందర్రావు, కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, క్రీడా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్‌రెడ్డిగారికి శుభాకాంక్షలు!








నవతరం:ఇచ్ఛాపురం:..ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని సంస్కరించే దిశగా జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న ఈ నిర్ణయం మెజారిటీ వర్గాల పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిబద్ధత కు కొలబద్దఈనియామకం.....!.. సామాజిక సమతుల్యాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా ఆచరించి సరైన నిర్ణయాన్ని సకాలంలో తీసుకొని ఇచ్ఛాపురం నియోజకవర్గం దీర్ఘకాల సమస్యను సున్నితంగా సమతుల్యతను పాటించి పరిష్కరించిన పార్టీ అధ్యక్షులు. అదేవిధంగాసీనియర్ నేత వాగ్ధాటి కలిగి సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన మేధావి వర్గానికి చెందిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం గారికి పార్లమెంట్ నియోజకవర్గానికి అధ్యక్షులుగా కొనసాగిస్తూ తీసుకున్న నిర్ణయం పార్టీ వర్గాలలో సంతృప్తిని ఆనందాన్ని కలిగించిందని మీ నిర్ణయం ద్వారా జగన్మోహన్ రెడ్డి గారు పరిస్థితులను అవగాహన చేసుకుని ఆచరిస్తున్నారు అనే విధానం అర్థం అవుతుందని ఈ సందర్భముగా వైయస్సార్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలియజేయవలసిన అవసరం ఉందని పార్టీ నేతలు కొందరు కొనియాడారు. ఈసమతుల్యత పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని సీనియర్ వైసీపీ నాయకులు పలువురు ఒక ప్రకటనలు తెలియజేశారు. యాదవులకు ఎమ్మెల్సీ, కాళింగలకుజిల్లాపరిషత్ చైర్ పర్సన్, నియోజకవర్గంకో ఆర్డినేటర్గారెడ్డిక సామాజిక వర్గానికి కేటాయిస్తూ సామజికసమతూకాన్ని పాటించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు. అదేవిధంగామరికొన్ని నియోజకవర్గాల్లో ఉత్తర శ్రీకాకుళంలో అస్తవ్యస్త పార్టీ పరిస్థితులను పరిష్కరించేందుకు క్షత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకొని ఏకపక్షంగా కాకుండా పార్టీప్రతిష్టతకు సమర్థులు ఎవరు వారి వారి ప్రజా బలములు ఏమిటి అన్నది తెలుసు కొని సంబంధిత నియోజకవర్గలపై దృష్టి సారించితే భవిష్య త్తులో మంచి పరిణామాలు చోటు చేసుకునేందుకు దోహద పడుతుందని అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. పార్టీ అధినేత దీనిపై దృష్టి సారించి సముషి తమైన నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని క్షత్రస్థాయి లోని ప్రజలు పార్టీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఆశిద్దాం వైఎస్ఆర్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటారని. ఈజిల్లాలోనిపార్టీ అభిమానులు క్షత్రస్థాయిలోని కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. సమర్థుడైన పిరియా సాయిరాజ్ గారికి సి ఈ సి సభ్యుని గానియమకం పొందినందుకు శుభాకాంక్షలు. అనుభవజ్ఞుడైన సీతారాం గారికి పార్లమెంట్ సమన్వకర్తగా కొనసాగించి నందుకు శుభాకాంక్షలు శ్యాంప్రసాద్ రెడ్డి, సాయిరాజ్, తమ్మినేని సీతారాం మాజీ స్పీకర్ గార్లనునియమించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిగారికిధన్యవాదాలు అని ఒక ప్రకటనలో ఈ సందర్భంగా నర్తనరేంద్రయాదవ్ మరియు సీనియర్ నాయకులు పదవులు పొందిన వారికి శుభాకాంక్షలు, అధినేతకు ధన్యవాదములు పత్రికల ద్వారా తెలియజేశారు.



## మోడల్ మార్కెట్లో సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి

### ::: సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్


కుత్బుల్లాపూర్, నవతరం: చింతల్ సర్కిల్ కార్యాలయం కోసం ఇబ్బంది పడుతున్న దృష్ట్యా జగద్గిరిగుట్టలోని మోడల్ మార్కెట్లో మొదటి అంతస్తు ఖాళీగా ఉన్నదని కావున దాంట్లో డిప్యూటీ కమిషనర్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ లేనందువల్ల కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయినటువంటి సర్కిల్ కార్యాలయాలకు కార్యాలయాలు అందుబాటులో లేకపోవడం బాధాకరమని ప్రభుత్వం అధికారులు, ఉద్యోగులకు కనీస సదుపాయాలు తీర్చకుండా అదరాబాదరగా జోన్లను, సర్కిళ్లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నదని, ఇప్పుడు అధికారులు సర్కిల్ కార్యాలయల ఏర్పాటు కోసం బాధపడుతున్నారని చింతల్ సర్కిల్ ను గాంధీనగర్లో ఏర్పాటు చేయడానికి స్థానికులు వ్యతిరేకిస్తున్నటువంటి సందర్భంగా జగద్గిరిగుట్ట మోడల్ మార్కెట్ లోని మొదటి అంతస్తు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని కావున అధికారులు పరిశీలించి సర్కిల్ కార్యాలయాన్ని మోడల్ మార్కెట్లో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు కోశాధికారి సదానంద్ శాఖ కార్యదర్శిలు సహదేవరెడ్డి, వెంకటేష్, సాయిలు, నరసింహారెడ్డి, చంద్రయ్య, సుంకిరెడ్డి, కృష్ణ, చేతన్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.









## జీడిమెట్లలో రంగోలి ఫెస్టివల్

కుత్బుల్లాపూర్, నవతరం: సూరారంలోని నార్త్ సిటీ స్కూల్లో అరైవ్ అలైవ్ కైట్ ఫెస్టివల్, రంగోలి కార్యక్రమాన్ని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. సురక్షత రహదారి పద్ధతులు, బాధ్యతాయుతమైన ప్రవర్తన, ట్రాఫిక్ నియమాలను పాటించడంపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హెల్మెట్ వాడకం, పాదచారుల క్రమశిక్షణ, ప్రమాద నివారణపై దృష్టి సారించే గాలిపటాల పండుగ, రంగోలి కార్యకలాపాల ద్వారా విద్యార్థులు రోడ్డు భద్రతా సందేశాలను అందించారు.





నూతన సంవత్సరం పురస్కరించుకుని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్... బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హరీష్ రావు కు శుభాకాంక్షలు తెలిపారు.
-నవతరం, హైదరాబాద్

# తెలంగాణ సమగ్రాభివృద్ధికి జాగృతి బ్లూప్రింట్

**పుష్కరకాల తెలంగాణ రాష్ట్రం**

**సంపూర్ణ అధ్యయనం సహా అన్ని కీలక అంశాలపై స్టడీ**

**రాజకీయ పార్టీల రాజ్యాంగాల అధ్యయనానికి ప్రత్యేక కమిటీ**

**ఈనెల 17న జాగృతి స్టీరింగ్ కమిటీకి నివేదిక ఇవ్వనున్న కమిటీలు**

**కమిటీల నివేదిక ఆధారంగా ప్రజాక్షేత్రంలోకి జాగృతి వెళ్లేలా నిర్ణయం**



హైదరాబాద్, నవతరం: రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక వికాసానికి, చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణకు, వివిధ వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోన్న తెలంగాణ జాగృతి రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అడుగులు వేయనున్నది. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం బ్లూ ప్రింట్ రూపొందించడంలో నిమగ్నమయ్యింది. జాగృతి జనంబాటలో భాగంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తోన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక కు ఉద్యమకారులు, వివిధ వర్గాల ప్రజల నుంచి తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వం అవసరమని సూచనలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రస్ఫుటింపజేసేలా రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తానని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్వీయ రాజకీయ శక్తిగా నిలుస్తామని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గం మంగళవారం సమావేశం అయి భవిష్యత్ కార్యాచరణపై చర్చించింది. ప్రజాస్వామిక పద్ధతిలో అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపజేస్తూ కమిటీలు ఏర్పాటు చేసి వాటి నివేదికల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో జాగృతి ముఖ్య నాయకులు బుధవారం సమావేశమై "పుష్కరకాల తెలంగాణ రాష్ట్రం ఉ సంపూర్ణ అధ్యయనం" సహా 30 కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని, రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల రాజ్యాంగాలను స్టడీ చేసి జాగృతికి ప్రజాస్వామ్యబద్ధమైన, పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడానికి న్యాయ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఎడ్యుకేషన్, హెల్త్, ఎంప్లాయిమెంట్, రైతు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ సాధికారత, కార్మిక, సింగరేణి, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, లిటరేచర్, హిస్టరీ ఉ హెరిటేజ్, ఎంప్లాయీస్, టీచర్స్, మహిళా సాధికారత, శిశు సంక్షేమం, యూత్ ఎంపవర్మెంట్, ఆన్ లైన్ కంటెంట్, ఉద్యమకారుల సంక్షేమం, ఇరిగేషన్, బడ్జెట్ ఎనాలిసిస్, మైనార్టీల సాధికారత, వలస (గల్ఫ్) కార్మికుల సంక్షేమం, స్టూడెంట్స్, రెవెన్యూ రిఫార్మ్స్ విభాగాల్లో విద్యావంతులు, నిపుణులతో కమిటీలు ఏర్పాటు చేశారు. ఒక్కో కమిటీలో ముగ్గురు నుంచి నలుగురు సభ్యులను నియమించారు. ప్రతి కమిటీలో విధిగా విద్యావంతులైన మహిళా నాయకులకు అవకాశం ఇచ్చారు. కమిటీల బాధ్యులు రానున్న పది రోజుల పాటు వారికి అప్పగించిన రంగాల్లో రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందిస్తారు. తమ నివేదికలను ఈనెల 17వ తేదీన జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ అధ్యక్షతన నియమించిన స్టీరింగ్ కమిటీకి సమర్పిస్తారు. స్టీరింగ్ కమిటీ నివేదికపై జాగృతి రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గం మరోసారి సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై అందరి అభిప్రాయలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటుంది.

# ఆటో డ్రైవర్లు ప్రజాసేవకులు

**పేరు చెడగొట్టుకోకండి**

**బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి పిలుపు**






బాలానగర్, నవతరం: సమాజంలో ఆటో డ్రైవర్లు అంటే చెడ్డ పేరు ఉంది కానీ నా దృష్టిలో ఆటో డ్రైవర్లు అంటే ప్రజా సేవకులు అని బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మీద అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడ మొదటగా గుర్తుకు వచ్చేది ఆటో అని, బాధితులను ఆటోలో ఎక్కించేందుకు ప్రాధాన్యత ఇస్తామని గుర్తు చేశారు. 100 శాతం ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగపడుతూ సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. గాంజా, మర్డర్, బ్రోతల్, దొంగతనం తదితర నేరాలకు సంబంధించిన కోణంలో చూస్తే ఆటోతోనే ముడిపడి ఉన్నాయని అన్నారు. ప్రయాణికుడు దేవుడితో సమానమని, ప్రయాణికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మొదట ఆటో డ్రైవర్లది అని నొక్కి చెప్పారు. ఆటోలో ప్రయాణించేందుకు ముందుకు వస్తున్న మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించకుండా మర్యాదతో వ్యవహరిస్తే బాగుంటుందని హితువు పలికారు. ఆటో డ్రైవర్లు అంటే గౌరవిస్తాం ఆ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని అందుకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాత్రి సమయాల్లో తిరిగే తోటి ఆటో డ్రైవర్ల పై సహచర ఆటో డ్రైవర్లు నిఘా పెట్టాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు. అంతకు ముందు ఈ సందర్భంగా జీడిమెట్ల సిఐ మల్లేశం మాట్లాడుతూ ఎవరో ఒక ఆటో డ్రైవర్ చేసిన తప్పుకు అందరిని అదే కోణంలోనే చూడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. అలా జరగకుండా ఉండాలి అంటే నేరం చేసే వాళ్ల గురించి సమాచారాన్ని తక్షణమే ఎప్పటికప్పుడు పోలీసులకు అందించాలని కోరారు. ఆటో డ్రైవర్లు నేరాలకు పాల్పడుతున్న కారణంగానే ప్రజలకు నమ్మకం పోయి ఓలా, ఉబర్ల లాంటి ఆన్లైన్ సేవలను ఆశ్రయించి క్షమంగా వెళుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాలానగర్ సీఐ నరసింహా రాజు మాట్లాడుతూ చాలావరకు ఆటో డ్రైవర్లు అనేక సంవత్సరాల సీనియారిటీ కలిగి ఉన్న వారని కొత్తగా ఆటోలు నడపడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్ల కారణంగా జరుగుతున్న నేరాలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆటో డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంబంధించి ఎవరెవరికి లైసెన్సు ఉన్నాయి లేవు అనే విషయాలకు సంబంధించి ఒక లిస్టు తయారు చేసుకోనని పిలుపునిచ్చారు. పదవ తరగతి పాస్, లేదా ఫెయిల్ అయి ఉండాలని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా ఓపెన్ ఎస్ఎస్సి ద్వారా అందరికీ పరీక్ష ఫీజు కట్టి పాసైన ఫెయిల్ అయిన వాళ్లకు ఒక సర్టిఫికెట్ వస్తుందని తద్వారా డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. ఆర్థికంగా పేదవారైన కొంతమందికి మాత్రం తానే స్వయంగా ఫీజు కట్టి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించే ప్రయత్నం చేస్తానని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే ప్రభుత్వం నుండి ఇన్సూరెన్స్, ఇతర సౌకర్యాలు అందుతాయని అన్నారు. ఆటోడ్రైవర్లు అడ్డాగా ఏర్పాటు చేసుకున్న ప్రాంతం నుండి ఒక లిస్టు తయారు చేయాలని కోరారు. ఒకరు ఇద్దరు ఫీజును తానే చెల్లిస్తానని మానవతా దృక్పథంతో ఈ కార్యక్రమానికి పూనుకున్నట్లు తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ కు యూనిఫామ్ ఉండాలి, బ్యాచ్ నెంబర్ కూడా ఉండాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్ లలో అత్యధిక శాతం ఎవరు కూడా యూనిఫామ్ ధరించడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్లు అంతా పోలీసుల కనుసన్నుల్లో ఉంటే వాళ్లందరికీ తగిన జాగ్రత్తలు, సూచనలు, సహకారాలు అంది ఇవ్వడానికి వీలవుతుందని పిలుపునిచ్చారు. స్థానికంగా ఆటో డ్రైవర్ లు అందరికీ సీరియల్ నెంబర్లను కేటాయిస్తామని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ నిజాయితీని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లు అంటే నమ్మకానికి మారుపేరని, అలాంటి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఎప్పటికప్పుడు ఆటో డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆటోలో ఎక్కడానికి యువతులు మహిళలు వస్తుంటారని వారందరినీ తమ కుటుంబంలోని వ్యక్తులుగా ఆదరించి గౌరవించి మర్యాదగా మాట్లాడాలని కోరారు. చిన్న చిన్న విషయాలతోనే చెడ్డ పేరు వస్తుందని గుర్తు చేశారు. సనత్ నగర్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక శాతం నేరాలు సెకండ్ హ్యాండ్ ద్వారా కొనుక్కున్న ఆటోల ద్వారానే అవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు 12 ఆటోలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆటోలు కొనుక్కున్నవాళ్లు వారి పేరుమీదకు పేర్లు మార్చుకోవడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్లు చెడ్డ పేరు తెచ్చుకొని మీ ఉపాధిని కోల్పోవద్దని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లు ఒక ప్రొఫెషనల్ గా ఉండాలని కోరారు. ఒక్కసారి చెడు ముద్రపడితే దాన్ని చెడిపేసుకోవడం చాలా కష్టమని అన్నారు. ఇంటి దొంగతనాలు చేయడానికి ముఖ్యంగా నంబర్ ప్లేట్ లేని ఆటోలనే వాడుతున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్లు మీరు కూడా పోలీసులేనని అన్నారు. రోడ్డుకు అడ్డంగా ఆటోలు పెట్టరాదని కోరారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సిఐ నరసింహారాజు, జీడిమెట్ల సిఐ మల్లేష్, సనత్ నగర్ సిఐ శ్రీనివాసులు, బాలానగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సక్రుం, ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, హాజీ మియా, ఆటో డ్రైవర్లు యూనియన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి చేపలు!





హైదరాబాద్, జనవరి 07, నవతరం: తెలంగాణలోని వివిధ చోట్ల పలువురు ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. హైదరాబాద్ బాగ్ అంబర్పేట్ లో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అక్కవరపు కిరణ్ కుమార్,ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బాగ్ అంబర్ పేట్ దేవాదాయశాఖకు చెందిన భూమికి సర్వే రిపోర్టు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసినట్లు బాధి బాధితుడి ఫిర్యాదు మేరకు నిఘా ఉంచి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బాధితుడు నుంచి రూ 1,50,000 డిమాండ్ చేసి మొదటి విడతగా 50వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుకున్నారు.కాగా రంగారెడ్డి జిల్లా నందిగామ ఎంపీడీవో సుమతి, ఏపీవో తేజ్ సింగ్, ఈదులపల్లి కార్యదర్శి చెన్నయ్యలు ఒకేసారి ముగ్గురు లంచగొండి అధికారులు పట్టుబడడం సంచలనంగా మారింది.. ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్, వారిని అరెస్టు చేశారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ

నవతరం, అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం,మామిళ్ల వారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉసిర్లగూడెం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ గ్రామ సర్పంచ్ వగ్గెల. లక్ష్మణరావు మరియు ఉప సర్పంచ్ వీర్నాల. శీను చేతుల మీదగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేస్తుందని అర్హులైన పతి పేదవాడికి రేషన్ కార్డు,రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత కరెంటు మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ వంటి అనేక సంక్షమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. అనంతరం18 సంవత్సరాలు వయసు పైబడిన మహిళలకు, ఒంటరి స్త్రీలకు, వితంతువులకు, డ్వాక్రా మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఓ.బి.సి అధ్యక్షుడు ఉప్పల. రాజశేఖర్ ఐకెపి వివోఏ గ్రామ దీపిక పి. బుజ్జి, అంగన్వాడి టీచర్ వరలక్ష్మ, ఆయా సీతా మహాలక్ష్మ, ఒంటరి మహిళలు, వితంతువులు,మహిళలు పాల్గొన్నారు.



# గంజాయి విక్రేతలు అరెస్ట్

జగద్గిరిగుట్ట, నవతరం: జగద్గిరిగుట్టలో గంజాయి అమ్ముతున్న సుబ్బారావు, అమర్ అనే వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి శిరిడీ హిల్స్ ప్రాంతంలో నివసించే సుబ్బారావు అనే వ్యక్తి మహారాష్ట్ర రాయగడ్ అనే ప్రాంతం నుండి గంజాయి తరలిస్తూ జగద్గురుటపైన ఉన్న చుట్టుపక్కల బస్తీలకు అనగా షిరిడిల్స్, రాజీవ్ గృహకల్ప, కోన మహాలక్ష్మ నగర్ తులసి నగర్ ఆల్విన్ కాలనీ వెంకటేశ్వర్ నగర్ జగద్గిరి నగర్ శ్రీనివాస్ నగర్ గాజులరామారం చుట్టుపక్కల బస్తీలకు అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు సుబ్బారావు, అమర్ అనే వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సమాచారం. గంజాయి అమ్ముతున్న సుబ్బారావు నుండి 1.3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించారు.



# ఉద్యమకారుల మహాసభలు జయప్రదం చేయండి

**::: తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పిలుపు**

కుత్బుల్లాపూర్, నవతరం: ఈ నెల 10 న జరిగే ఉద్యమకారుల సభను జయప్రదం చేయాలని కోరుతూ నేడు జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఎంతోమంది ఉద్యమించగా ఏర్పడేదే స్వరాష్ట్రం ఉద్యమా పార్టీ అని చెప్పుకొని 10 ఏళ్లు పరిపాలించిన ఉద్యమకారులను విస్మరించింది. నాటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఇకనైనా మేల్కొని ఉద్యమకారులకు తగు న్యాయం చేసి సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. సూర్యాపేటకు వేలాదిగా తరలి వచి సభలు జయప్రదం చేయాలని ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రవీణ్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్, సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర యాకయ్య, ఉద్యమకారులు వెంకటేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గణేష్, జర్నలిస్ట్ నాయకులు దప్పు రామస్వామి, తోండ వెంకట్, రాములు, హరినాథ్ రావు, రజిత, రాజు, అంజి, కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రాధాన్యం

**సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ గారు**

**పైప్ లైన్ లీకేజీని గుర్తించి తక్షణమే మరమ్మత్తు పనులు చేయించిన సర్పంచ్ పోలేబోయిన సుజాత**

నవతరం అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామపంచాయతీలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ రాజీవ్ సెంటర్లో మెయిన్ రోడ్డు పక్కన నీటి పైప్లైన్ లీకేజ్ లను గుర్తించి తక్షణమే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టిన కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పాల్గొని గ్రామస్తులతో మాట్లాడుతూ,పంచాయతీ పరిధిలో లీకేజీలు మరియు ఇతర ప్రజా సమస్యలు ఏమైనా ఉన్నచో వెంటనే సర్పంచ్ దృష్టికి,పంచాయతీకి తెలియజేయాలి అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే మాకు ప్రాధాన్యమని, ప్రజల సమస్యల పరిష్కారమే- గ్రామ అభివృద్దే లక్ష్యంగా సర్పంచ్ పనిచేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు గారు, గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ అభినందన సభ

**::: కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు**



నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : ఖమ్మంలో నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ నూతన సర్పంచులు, ఉప సర్పంచుల అభినందన సభలో మాజీ మంత్రివర్యులు, తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు కలిసిన సందర్భం ఆ పార్టీ నాయకుల్లో కనువిందు కలిగించింది.

# చమురుకంటే విలువైనది స్వేచ్ఛ




**::: రమేష్ రాంపల్లి**

చరిత్రను ఎప్పుడు తిరగేసినా, ఒక దృశ్యం పదే పదే ఎదురవుతుంది. ఒక దేశం తన వనరులపై హక్కులు ప్రకటించినప్పుడల్లా అక్కడ "ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది" అనే అలారం మోగుతుంది. ప్రజలకోసం సంపదను వినియోగిస్తే, అది "నియంత పాలన"గా ముద్ర వేయబడు తుంది. సామ్రాజ్యవాద దురాక్రమణల పర్వంలో ఇది కొత్త కథేమీకాదు. దశాబ్దాలుగా కొనసాగుతున్న పాతకథే. ఈ కథలో తాజా అధ్యాయం వెనిజులా. "స్వేచ్ఛ", "మానవ హక్కులు", "ప్రజాస్వామ్యం" అనే అందమైన పదాల వెనక దాగి ఉన్న అమెరికా అసలైన ముఖం ఇక్కడ మరోసారి బట్టబయలైంది. చమురు, ఆధిపత్యం, లాభాల కోసం ఒక దేశాన్ని మోకాళ్ల మీద కూర్చోబెట్టాలన్న క్రూర ప్రయత్నమే ఈ రోజు వెనిజులాపై జరుగుతున్న దుశ్చర్యల సారాంశం. సామ్రాజ్యవాదం అనేది కేవలం ట్రంపులాంటి దుర్మార్గ పాలకుల స్వభావం మాత్రమే కాదు. అది పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక నిర్దిష్ట దశలోకి ప్రవేశించిన ప్పుడు అనివార్యంగా పుట్టుకొచ్చే రాజకీయ, సైనిక రూపం. దానికి తన లాభాల కోసం మార్కెట్లు కావాలి, వనరులు కావాలి, కారుచౌకగా కార్మికుల శ్రమ కావాలి. అవి దొరక్కపోతే ఆయుధాలు మాట్లాడతాయి. ఇదే దాని సిద్ధాంతం. వెనిజులాపై దాడి, మదురో అపహరణ ఈ సిద్ధాంతానికి అత్యంత స్పష్టమైన తాజా ఉదాహరణ.

వెనిజులా అమెరికాకు అకస్మాత్తుగా శత్రువుగా మారలేదు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశంగా వెనిజులా ఎప్పటినుంచో అమెరికా పెట్టుబడులకు ఆకర్షణీయమైన ప్రాంతం. వెనిజులా చమురు క్షేత్రాలపై అమెరికా కంపెనీలది తిరుగులేని ఆధిపత్యం. కానీ 1998లో హ్యూగో చావెజ్ అధికారంలోకి రావడం దీనికి గండికొట్టింది. చావెజ్ చమురు నిక్షేపాలన్నిటినీ జాతీయం చేశాడు. వెనిజులా చమురు మీద హక్కు బహుళజాతి కంపెనీల నుంచి వెనిజులా ప్రజల చేతుల్లోకి వెళ్లింది. ఇది అమెరికా సామ్రాజ్యవాదానికి అతిపెద్ద సవాల్‌గా మారింది. చావెజ్ ప్రభుత్వం చమురు ఆదాయాన్ని విద్య, వైద్యం, గృహాలు, పేదల సంక్షమంపై ఖర్చు చేయడం, లాటిన్ అమెరికాలో సామ్రాజ్య వాద వ్యతిరేక ఐక్యతకు ఊపిరి పోయడం, ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాల రూపకల్పనకు పూనుకోవటం, చావెజ్ అనంతరం మదురో దాన్ని కొనసాగించడరౌ ఇవన్నీ అమెరికా లక్ష్యలకు ఆటంకంగా మారాయి.

అమెరికాకు అసలు సమస్య మదురో కాదు. అక్కడి ఎన్నికల విధానమూ కాదు. వెనిజులా ఒక ప్రత్యామ్నాయ విధానానికి నమూనాగా మారడమే. ఒక దేశం తన వనరులపై తనకు హక్కుందని చెప్పడం, ప్రజల కోసం సంపదను వినియోగించడం, అమెరికా ఆదేశాలను లెక్కచేయకపోవడరౌ ఇవన్నీ ఇతర దేశాలకు కూడా ప్రేరణ అవుతాయన్న భయం అమెరికాను వెంటాడుతోంది. అందుకే వెనిజులాను "విఫల దేశం", "నియంత పాలన" అంటూ చిత్రీకరించడం మొదలు పెట్టి కొనసాగిస్తోంది. అమెరికా సామ్రాజ్య వాదం ఎప్పుడూ ఒక నాటకం ఆడుతుంది. తను ఏ దేశాన్నయితే కబళించాలని అనుకుంటుందో ముందుగా ఆ దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటుంది. తర్వాత మానవ హక్కుల పేరుతో విమర్శలు చేస్తుంది. ఆపై ఆంక్షల చట్రంలో బంధిస్తుంది. ప్రజలు ఆకలితో, మందుల కొరతతో అల్లాడుతుంటే, ఆ బాధను ఆ దేశ ప్రభుత్వాల వైఫల్యంగా చిత్రిస్తుంది. చివరికి "ప్రజలను కాపాడేందుకు" జోక్యం చేసుకుంటామంటుంది. ఇరాక్‌లో ఇదే జరిగింది. లిబియాలోనూ ఇదే జరిగింది. వెనిజులాలో కూడా ఇప్పుడు అదే కథ తిరిగి రాయబడుతోంది.

వెనిజులాపై అమెరికా విధించిన ఆర్థిక ఆంక్షలు ఒక నిశ్శబ్ద యుద్ధం. చమురు ఎగుమతులపై ఆంక్షలు, విదేశీ బ్యాంకుల్లో ఉన్న వెనిజులా ఆస్తుల స్వాధీనం, ఆహారం, ఔషధాల దిగుమతులకు అడ్డంకులు.. ఇవన్నీ ప్రజల జీవనంపై దాడిచేశాయి. సమస్యల్లో ముంచెత్తాయి. ఇందుకు కారణం మదురో పాలన కాదని, అమెరికా విధించిన ఆర్థిక యుద్ధమేనని ప్రపంచం తెలుసుకోవాలి. మరో విడ్డూరం ఏమిటంటౌ ఎన్నికల్లో గెలవని, ప్రజల్లో బలం లేని ఒక వ్యక్తిని "తాత్కాలిక అధ్యక్షుడు"గా ప్రకటించడం, ప్రపంచ దేశాలపై అతన్ని గుర్తించమని ఒత్తిడి చేయడం, ఆ దేశ ప్రజల ఆస్తులను అతని చేతుల్లో పెట్టడం, ఆపైన అప్పనంగా కాజేయడరౌ ఇదే అమెరికా ప్రజాస్వామ్యానికి ఇచ్చే 'బహుమానం'. నిజానికిది ఒక దేశ సార్వభౌమధికారానికి బహిరంగ అవమానం. జువాన్ గ్వాయిడో ప్రయోగం చెబుతున్నది ఇదే కదా!. అందుకే ఆ ప్రయోగం విఫలమైంది. ప్రజలు తిరస్కరించారు. వెనిజులా ప్రజలు మరోసారి మదురోనే మా నాయకుడని చాటిచెప్పారు. ఇలా అన్ని ఆప్షన్లు అయిపోయాక ఇప్పుడీ మదురో అపహరణకు బరితెగించింది అమెరికా. "అన్ని ఆప్షన్లు టేబుల్ మీదే ఉన్నాయి" అని అమెరికా పదేపదే హెచ్చరించడం వెనిజులాకు మాత్రమే కాదు, ప్రపంచ దేశాలన్నింటికీ ఒక బెదిరింపు. మా మాట వినకపోతే, మా ఆదేశాలను పాటించకపోతే, మీకూ ఇదే గతి అని చెప్పడమే అందులోని సందేశం. ఇది నేరుగా ఒక దేశ సార్వభౌమాధి కారంపై దాడి. అంతర్జాతీయ చట్టాల పట్ల బహిరంగ నిర్లక్ష్యం. ఇలా లాటిన్ అమెరికా మొత్తాన్ని తన ప్రయోగశాలగా మార్చింది అమెరికా. గ్వాటెమాలా, చిలీ, నికారాగ్వా, హౌండూరాస్, క్యూబా.. ఇప్పుడు వెనిజులా.. ఇలా ఈ జాబితా అంతులేనిది.

వెనిజులా పోరాటం కేవలం ఒక దేశం పోరాటం కాదు. ఇది ప్రపంచ ప్రజల పోరాటం. ఇది చమురు కోసం కాదు, ఆత్మగౌరవం కోసం. ఒక వ్యక్తి కోసం కాదు, ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కు కోసం. ఈ సందర్భంలో భారతదేశం సహా అనేక దేశాల మౌనం కూడా ప్రశ్నార్థకమే. వెనిజులాపై జరుగుతున్న ఈ దుశ్చర్యలను స్పష్టంగా ఖండించాల్సిన బాధ్యత ప్రపంచ దేశాలన్నిటిపైనా ఉంది. ఆర్థిక ఆంక్షల ఎత్తివేత, సైనిక బెదిరింపుల విరమణ, వెనిజులా ప్రజల స్వయం నిర్ణయ హక్కుకు మద్దతౌ ఇవి కేవలం ఆకాంక్షలు కాదు, ప్రపంచ ప్రజల ఆశయాలు.

ఆ ఆశయాలపై దాడులను ఎదురించాల్సిందే. సామ్రాజ్య వాదానికి సైనిక చర్య చివరిదశ మాత్రమే. దానికి ముందు జరిగేది రాజకీయ, మానసిక, ఆర్థిక యుద్ధం. వెనిజులా విషయంలో అమెరికా మొదట అంతర్జాతీయ మీడియాలో ఒక చిత్రాన్ని చూపింది. ఆహారం లేదు, మందులు లేవు, "ప్రజలు దేశం విడిచిపోతున్నారు" అనే వార్తలు ప్రపంచం నలుమూలలకి పంపించింది. కానీ వాటి మూల కారణాన్ని దాచిపెట్టింది. ఆ పరిస్థితులకు కారణం మదురో ప్రభుత్వ విధానాలే అన్నట్టు చిత్రీకరించింది. అమెరికా విధించిన ఆంక్షలే ఆ సంక్షభానికి కారణమనే వాస్తవాన్ని దాచివుంచింది. ఇది సామ్రాజ్యవాద ప్రచార యంత్రాంగం పని చేసే తీరుకు క్లాసిక్ ఉదాహరణ. అందుకే వెనిజులా వార్తల్లో ప్రజల పోరాటం కనిపించదు. అక్కడి ప్రజలు అమెరికా ఆంక్షలను ఎలా తట్టుకుంటు న్నారు, ఎలా సంఘటితమవుతున్నారు, ఎలా ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు అనే కథలు పెద్దగా బయటకు రావు. బదులుగా గందరగోళం, అశాంతి, అస్థిరత మాత్రమే చూపిస్తారు. ఇది ప్రజల మనస్సుల్లో "జోక్యం అవసరం" అన్న భావన నాటేందుకు చేసే మానసిక యుద్ధం.

ఈ యుద్ధంలో భాగంగానే అమెరికా సామ్రాజ్యవాదం వెనిజులాను ఒంటరి చేయాలనే ప్రయత్నంలో లాటిన్ అమెరికా దేశాలపై తీవ్ర ఒత్తిడి తెచ్చింది. కానీ ఆ దేశాల్లో ప్రజాచైతన్యం పెరుగుతోంది. లాటిన్ అమెరికా చరిత్ర ప్రపంచానికో అనుభవాన్ని ఇచ్చింది. అమెరికా మద్దతుతో ఏర్పడిన నియంతృత్వాలు చివరికి ప్రజల తిరుగుబాట్లలో కూలిపోతాయి అని నిరూపించింది. ఈ చారిత్రక అనుభవమే వెనిజులా ప్రజలకు కూడా బలం ఇస్తోంది. ఇదే సమయంలో ప్రపంచం ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తోంది. ఏకధ్రువ ప్రపంచం క్రమంగా కూలిపోతోంది. చైనా, రష్యా వంటి శక్తులు అమెరికా ఆధిపత్యాన్ని బహిరంగంగా సవాలు చేస్తున్నాయి. ఇది సామ్రాజ్యవాదాన్ని మరింత దూకుడుగా, మరింత అసహనంగా మారుస్తోంది. తన ఆధిపత్యం చేజారిపోతుందన్న భయమే వెనిజులా వంటి దేశాలపై దాడులను మరింత తీవ్రం చేస్తోంది. ఈ నేపథ్యంలో వెనిజులా ఓ రాజకీయ భూభాగం మాత్రమే కాదు, అది బహుళధ్రువ ప్రపంచ నిర్మాణంలో ఒక కీలక మలుపు. ప్రత్యామ్నాయానికి పిలుపు.

ప్రత్యామ్నాయమే మానవ సమాజాన్ని ముందుకు నడిపిస్తోందని చరిత్ర చెబుతోంది. ఆ చరిత్ర సాక్షగా వెనిజులా ఇప్పుడు ప్రపంచానికి అవసరమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది. దేశ సంపదను ప్రజల కోసం వినియోగించడం తప్పా? విద్య, వైద్యం మార్కెట్ సరుకులు కాకూడదని చెప్పడం నేరమా? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేనితనమే అమెరికా ఆగ్రహానికి మూలం. వెనిజులా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తక్కువగా చూడలేం. ఆర్థిక ఒత్తిడి నిజం. జీవన వ్యయాలు పెరిగాయి. కానీ అదే సమయంలో అక్కడ ప్రజలు సంఘటిత మవుతున్నారు. కమ్యూన్‌లు, సహకార వ్యవస్థలు, ప్రజా పంపిణీవ్యవస్థలౌ ఇవన్నీ ఆంక్షల మధ్యలోనూ నిలబడ్డాయి. ఇది ఒక ముఖ్యమైన సత్యాన్ని గుర్తుచేస్తుంది. సామ్రాజ్యవాదం ఒక దేశాన్ని ఆర్థికంగా నలిపివేయగలదు గానీ, ప్రజల సామూహిక సంకల్పాన్ని పూర్తిగా ధ్వంసం చేయలేదు.

ఈ సందర్భంలో ప్రపంచ ప్రజాస్వామ్య శక్తుల పాత్ర అత్యంత కీలకం. వెనిజులా పరిణామాలను ఒక ప్రాంతీయ సమస్యగా చూడటం పొరపాటు. ఇది రేపు ఏ దేశానికైనా ఎదురయ్యే ప్రమాదానికి సంకేతం. భారతదేశం వంటి దేశాలు నిజంగా స్వతంత్ర విదేశాంగ విధానం పాటించాలని అనుకుంటే, సామ్రాజ్యవాద దురాక్రమణలపై స్పష్టంగా మాట్లాడాలి. మౌనం తటస్తత కాదు, అది బలవంతుడి పక్షన నిలబడటమే. వెనిజులా మీద అమెరికా సామ్రాజ్యవాదం చేస్తున్న దాడి ఒక దేశాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకున్నది కాదు. ఇది ప్రపంచ ప్రజలందరికీ ఇచ్చే హెచ్చరిక. కానీ చరిత్ర పదేపదే నిరూపించిన సత్యమొకటి ఈ హెచ్చరికను సవాలు చేస్తోంది. 'సామ్రాజ్యవాదం తన శక్తి పరాకాష్టకు చేరిప్పుడు మరింత అహంకారంగా, మరింత క్రూరంగా ప్రవర్తిస్తుంది. కానీ అదే దశ దాని పతనానికి కూడా సూచిక' అన్న సత్యాన్ని మనమిక్కడ గుర్తించాలి. అమెరికా సామ్రాజ్యవాదం ఈ రోజు వెనిజులాపై చూపుతున్న దురాక్రమణలు ఆ అహంకారానికి నిదర్శనం. ఇవి తాత్కాలికంగా ప్రజాస్వామ్యాన్ని అణచి వేయొచ్చుగాక.. కానీ దీర్ఘకాలంలో ప్రజల చైతన్యానికి మరింత పదును పెడతాయి. వియత్నాం గెలిచింది. క్యూబా నిలబడింది. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లలో యుద్ధవిమానాలు విధ్వంసం సృష్టించినా, ప్రజల సంకల్పం ఇంకా ఓడిపోలేదు. అదే చరిత్ర వెనిజులాలో కూడా పునరావృతమవుతుంది. ఎందుకంటే చమురు కంటే విలువైనది ప్రజల ఆత్మగౌరవం. సైనిక శక్తికంటే బలమైనది ప్రజల సంకల్పం. ప్రపంచం ఇప్పుడు ఒక మలుపు దగ్గర నిలబడి ఉంది. సామ్రాజ్యవాద ఆదేశాలకు లోబడి నడిచే పాత దారినే కొనసాగించాలా? లేక ప్రజల అవసరాలు, స్వయంనిర్ణయాధికార హక్కు, సమానత్వం ఆధారంగా ఒక కొత్త దిశలో ప్రయాణించాలా? ఈ ప్రశ్నకు వెనిజులా ఇప్పటికిప్పుడే సమాధానం ఇవ్వలేకపోవచ్చౌ కానీ ఆ ప్రశ్నను అత్యంత స్పష్టంగా, అత్యంత ధైర్యంగా ప్రపంచం ముందుంచుతోంది. సామ్రాజ్యవాదానికి ఎదురు నిలిచే ప్రతి ప్రజా పోరాటం, అది ఎంత ఒంటరిగా కనిపించినా, ప్రపంచ మార్పుకు విత్తనమే.

# రాష్ట్రస్థాయిలో గిరిజన క్రీడల పోటీలు

**ఐటీడీఏ భద్రాచలం**





నవతరం, ఖమ్మం భద్రాద్రి జిల్లా : రాష్ట్రస్థాయిలో జరుగుతున్న గిరిజన క్రీడల పోటీలలో ఐటీడీఏ భద్రాచలం తరపున వివిధ క్రీడల పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు అత్యంత ప్రతిభతో ఆడి గెలుపొందారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.బుధవారం నాడు రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలు ఐటీడీఏ ఏటూరు నాగారం పరిధిలోని కొమరం భీమ్ క్రీడా ప్రాంగణంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఘనంగా ప్రారంభించారని అన్నారు.

మొదటిరోజు పోటీలలో ఐటీడీఏ భద్రాచలం తరపున పాల్గొన్న క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో బహుమతులు సాధించారని,

**అథ్లెటిక్స్ ఫలితాలు**

బాలురు ఉ అండర్ 14 విభాగం

100 మీటర్ల పరుగు పందెంలో పి. సిద్ధార్థ దొర ప్రథమ స్థానం,

600 మీటర్ల పరుగు పందెంలో ఐ. ధీరజ్ తృతీయ స్థానం సాధించారు. లాంగ్ జంప్‌లో జి. హర్షవర్ధన్ ప్రథమ స్థానం, ఎం. కృష్ణమోహన్ తృతీయ స్థానం పొందారని అన్నారు. షాట్ పుట్‌లో టి. ధనుష్ ప్రథమ స్థానం, ఈ. కిషోర్ ద్వితీయ స్థానం సాధించారని,

**బాలికలు ఉ అండర్ 14 విభాగం**

100 మీటర్ల పరుగు పందెంలో కె. వర్షిని ద్వితీయ స్థానం,

600 మీటర్ల పరుగు పందెంలో ఈ. సమీరా ద్వితీయ స్థానం పొందారని,

షాట్ పుట్‌లో జె. నిక్షత ప్రథమ స్థానం సాధించారని,

బాలురు ఉ అండర్ 17 విభాగం

100 మీటర్ల పరుగు పందెంలో డి. లోకేష్ ద్వితీయ స్థానం,

షాట్ పుట్‌లో కె. ఉమేష్ ద్వితీయ స్థానం, పి. సందీప్ తృతీయ స్థానం సాధించారని,

**బాలికలు ఉ అండర్ 17 విభాగం**

100 మీటర్ల పరుగు పందెంలో వై. శృతిహాసిని తృతీయ స్థానం, 800 మీటర్ల పరుగు పందెంలో వి. దుర్గా ద్వితీయ స్థానం, షాట్ పుట్‌లో ఈ. వెన్నెల ప్రథమ స్థానం సాధించారని,

**జట్టు క్రీడల ఫలితాలు**

బాలురు అండర్‌ఉ17 వాలీబాల్ జట్టు,బాలురు అండర్‌ఉ17 కబడ్డీ జట్టు,బాలికలు అండర్‌ఉ17 కబడ్డీ జట్టు రెండేసి మ్యాచులు గెలుపొందాయని, బాలికలు అండర్‌ఉ14 కబడ్డీ జట్టు ఒక మ్యాచ్, అండర్‌ఉ14 మరియు అండర్‌ఉ17 బాలురు క్యారమ్స్ జట్లు ఒక్కో మ్యాచ్ గెలుపొందాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ భద్రాచలం క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, ఎస్ బాలసుబ్రమణ్యం పిడి ఏఎస్‌ఓలు కొమరం వెంకటనారాయణ, ఎస్. నాగేశ్వరరావు, బండ రాంబాబు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోచులు మరియు ఇన్‌చార్జులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారని క్రీడాకారుల విజయానికి సహకరించిన అందరికీ అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడమైనదనీ బొల్లి గోపాలరావు క్రీడల అధికారి, ఐటీడీఏ భద్రాచలం తెలిపారు.



**మంగళవారం నాడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు చేతులు మీదుగా సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా బాలానగర్ నాగార్జున కాలనీ చెందిన బెదక్ వైజనాథ్ (తండ్రి బి .వీరప్ప) కు రూపాయలు 2,80,000 చెక్కును లబ్దిదారులకి అందజేశారు. - నవతరం, హైదరాబాద్**

## తెలంగాణలో మరో 5 జిల్లాలు



నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : తెలంగాణలో జిల్లాల పునర్విభజనపై ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలపై సమీక్ష చేపట్టి, పాలనా సౌలభ్యం, స్థానిక అవసరాలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించనుంది. మున్సిపల్ ఎన్నికల అనంతరం ఈ ప్రక్రియ మొదలయ్యే అవకాశముంది. కొత్తగా మరో 5 జిల్లాలు ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో జిల్లాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అవసరమని ప్రభుత్వం భావిస్తోంది.

# తెలుగు భాషలో ఛార్జ్ షీట్

## పోలీసు శాఖలో సరికొత్త అధ్యాయం!


## దుండిగల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ స్వరూప

కుత్బుల్లాపూర్, జనవరి 7, నవతరం: ?సాధారణంగా పోలీస్ దర్యాప్తు, కోర్టు పత్రాలు అంటే అంతా ఇంగ్లీష్‌మయం.. కానీ ఆ విధానానికి స్వస్తి పలికి, సామాన్యులకు అర్థమయ్యేలా మన మాతృభాష తెలుగులో అభియోగపత్రం (ఛార్జ్ షీట్) దాఖలు చేసి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.. దుండిగల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ స్వరూప. విశేషాలు ఇలాఉన్నాయి: ?మాతృభాషపై మక్కువ, ఇంగ్లీష్ రాని సామాన్యులకు కూడా కేసు వివరాలు అర్థం కావాలనే ఉద్దేశంతో 2025లో రెండు కేసుల దర్యాప్తు నివేదికలను పూర్తిగా తెలుగులోనే కోర్టుకు సమర్పించారు. ?సత్వర న్యాయం: ఒక మిస్సింగ్ కేసును వేగంగా ఛేదించి, తల్లి బిడ్డలను క్షమంగా కుటుంబ సభ్యులకు అప్పగించి తన కర్తవ్యాన్ని చాటుకున్నారు. ?ఉన్నతాధికారుల ప్రోత్సాహం: ఏసీపీ శంకర్ రెడ్డి సహకారంతో, మేడ్చల్ కోర్టులో ఈ తెలుగు అభియోగపత్రాలను దాఖలు చేయడం విశేషం.



**దక్కిన గౌరవం:**

?తెలంగాణ రాష్ట్ర అధికార భాషలో దర్యాప్తు పూర్తి చేసినందుకు గాను, ఇటీవల బంజారాహిల్స్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మరియు శిఖా గోయల్ ఐపీఎస్ చేతుల మీదుగా ఆమె ప్రశంసలు అందుకున్నారు.



# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ!

**జనజీవన స్రవంతిలోకి 26 మంది మావోయిస్టులు.**

**ఎన్‌కౌంటర్లు జరగడంతో దళ సభ్యులలో అభద్రతాభావం పెరిగి లొంగుబాట్లు**



ఛత్తీస్‌గఢ్, జనవరి 7,నవతరం: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సూక్మ జిల్లాలో మావోయిస్టు ఉద్యమానికి గట్టి దెబ్బ తగిలింది, జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్,ఎదుట బుధవారం మరో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టుల కోటగా పిలవబడే బస్తర్ రీజియన్‌లో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జనజీవన స్రవంతిలోకి రావాలన్న ప్రభుత్వ పిలుపు మేరకు పోలీసుల పూన నర్కోమ్, కొత్త ఉదయం ప్రచార కార్యక్రమానికి ఆకర్షితులై వీరంతా ఆయు ధాలు వీడుతున్నారు.

**కీలక నేతలు.. రూ. 64 లక్షల రివార్డు**

లొంగిపోయిన వారిలో మావోయిస్టు పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న వారు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీరి ప్రస్థానం పై ప్రభుత్వం గతంలోనే భారీ రివార్డులను ప్రకటించింది. లొంగిపోయిన 26 మందిపై కలిపి ప్రభుత్వం 64 లక్షల రూపాయల రివార్డును ప్రకటించింది. వీరంతా మావోయిస్టు పార్టీకి చెందిన మార్వార్ డివిజన్ మరియు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమిటీ సభ్యులుగా గుర్తించబడ్డారు. ఛత్తీస్‌గఢ్ పోలీసు యంత్రాంగం, సిఆర్పిఎఫ్ అధికారుల సమక్షంలో ఈ లొంగుబాటు ప్రక్రియ జరిగింది. మావోయిస్టు భావజాలం పట్ల విరక్తి చెంది, అభివృద్ధి వైపు మొగ్గు చూపుతూ వీరంతా లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తక్షణ సహాయం అందించి, పునరావాసం కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఇటీవలి కాలంలో ఛత్తీస్ గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత చర్యలు వేగవంతం కావడం, కీలక ఎన్‌కౌంటర్లు జరగడంతో దళ సభ్యులలో అభద్రతాభావం పెరిగి లొంగుబాట్లు కొనసాగుతు న్నాయి.

# ఓటుకు నోటు నేరస్తుడెవరు?

**నవతరం,బ్యూరో చీఫ్**

మనం తరచూ వినే ఒక మాట గురించి తెలుసుకుందాం. అదే "ఓటుకు నోటు".

ఈ మాట వినగానే మనకు ముందుగా ఎవరు గుర్తుకు వస్తారు?డబ్బు తీసుకున్న ఓటరు.

కానీ ఈ రోజు ఒక సూటి ప్రశ్న వేయాల్సి ఉంది. డబ్బు తీసుకున్నవాడే నేరస్తుడా? లేదా డబ్బు ఇచ్చినవాడు కూడా సమానంగా బాధ్యుడా? ఇది కోడి ముందా విత్తు ముందా? అనే ప్రశ్నలా అనిపిస్తుంది.

ఓటు ముందా? నోటు ముందా? ఓటరు ముందుగా డబ్బు అడిగాడా? లేదా పోటీదారుడే ముందుగా ప్రలోభం చూపాడా? నిజాయితీగా మనసుపెట్టి ఆలోచిద్దారా మన గ్రామాల్లో, మన పట్టణాల్లో ఎవరైనా ఓటరు ఇలా అడిగాడా?

"దయచేసి నా ఓటుకు డబ్బు ఇవ్వండి" అని? లేదే!

పోటీలో ఉన్నవాళ్లే ముందుకు వస్తారు.డబ్బు ఇస్తారు. మద్యం ఇస్తారు. బహుమతులు ఇస్తారు. హామీల వర్షం కురిపిస్తారు. ఇక్కడ మాత్రమే "తీసుకోవడం" అనే విషయం మొదలవుతుంది. ఇవ్వడం లేకుండా తీసుకోవడం ఉండదు! అయితే ఓటరు పరిస్థితి కూడా ఆలోచించ వలసిందే. పేదరికం. నిరుద్యోగం.ఎన్నికల తర్వాత మరిచిపోయిన హామీలు.

"ఎవరు వచ్చినా మా జీవితం మారదు" అనే నిరాశ. అలాంటి పరిస్థితిలో ఏ ఓటరు అయినా ఇలానే అనుకుంటాడు: "ఓటు వేసినా మార్పు లేదు. కనీసం ఇప్పుడు ఇచ్చేదైనా తీసుకుందాం." అయితే ఇది నేరబుద్ధా? లేదా వ్యవస్థపై వచ్చిన నిరాశా? మన సమాజంలో ఒక విచిత్రమైన న్యాయం ఉంది. శక్తివంతుడు ఇస్తే అది "రాజకీయ వ్యూహం". బలహీనుడు తీసుకుంటే అతడు "నేరస్తుడు". ఇది న్యాయమా? బలహీనుడిని నిందించడం సులువు. శక్తివంతుడిని ప్రశ్నించడం కష్టం. అందుకే "ఓటుకు నోటు" అన్నప్పుడు వేలెత్తి చూపేది ఓటర్ని మాత్రమే. అయితే అసలు బాధ్యత ఎవరిది? మూడు విధాలుగా మనం ఆలోచించాలి. మొదట డబ్బు లేకుండా గెలవలేమనే రాజకీయ సంస్కృతి. రెండవది ఎన్నికల తర్వాత ప్రజలను మర్చిపోయే పాలన. మూడవది అవగాహన, ఆశ కోల్పోయిన ఓటరు. కానీ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమంటే మొదటి రెండు లేకుండా మూడవది ఉండదు.

"డబ్బు తీసుకోకండి" అని చెప్పడం సరిపోదు. ఓటరుకు ఇలా అనుకోవాలి "నా ఓటుకు విలువ అయినది నా ఓటుతో నా జీవితం మారుతుంది". అది జరిగే వరకు ఓటుకు నోటు అనే ఆర్థిక నేరప్రవృత్తి ఆగదు గాక ఆగదు.



చివరిగా.... "ఓటుకు నోటు" ఓటరి నైతిక వైఫల్యం కాదూ ప్రజాస్వామ్య వ్యవస్థ వైఫల్యానికి అద్దం లాంటిది."

ఆ అద్దంలో మనమంతా మన ముఖం చూసుకోవాలి. నిజానికి రాజకీయ నాయకుడు ఎందుకు నా వెనుక ఇంతమంది ఉన్నారు అని నిరూపించుకోవాలని తాపత్రయపడతాడు. అందుకోసం డబ్బిచ్చి ఎందుకు ఓట్లు కొనుకుంటున్నారు. జనాన్ని తన చుట్టూ ఎందుకు తిప్పుకుంటాడు. నిజానికి ఇది ఒక మానసిక అసమతుల్యత. ఇది తండ్రి నుండి సంతానానికి గెలిచిన వారి నుండి ఓడిన వారికి సోకుతూ ఉంటుంది, ప్రజా శ్రేయస్సు కోరుకునే వాడు చాలా సింపుల్ గా ఉంటారు. చాలా కొద్ది మందే కనిపిస్తారు. మనకి ఏ పార్టీకి చెందిన వారైనా వారిని మాత్రం మనం కాపాడుకోవాల్సి ఉంటుంది. అందుకే డబ్బు అందుకున్న వాటర్ ఇచ్చిన రాజకీయ నాయకులను చూసి నవ్వుతూ ఉంటాడు.మడిపల్లి

# ఆహార కల్తీపై కఠిన వైఖరి

**ప్రజారోగ్యంతో చెలగాటమాడితే చర్యలు తప్పవు**

**హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరిక**

**ఆహార కల్తీ నిరోధానికి పోలీసు, ఫుడ్ సేఫ్టీ అధికారుల సన్నాహక సమావేశం**



నవతరం బ్యూరో చీఫ్ : నగరంలో ఆహార కల్తీని ఇక ఎంతమాత్రం ఉపేక్షంచేది లేదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ హెచ్చరించారు. కల్తీ రక్కసిని కూకటివేళ్లతో పెకిలించేందుకు పోలీసు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను రంగంలోకి దించుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఆహార కఅబశ్రీశ్రీల్తీని నిరోధించఅబశ్రీశ్రీడానికి తీసుకోవాల్సిన చఅబశ్రీశ్రీర్యఅబశ్రీశ్రీలపై బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీలో బుధవారం ఆహార భద్రతా విభాగం ఉన్నతాధికారులతో నగర సీపీ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అధ్యక్షతన సఅబశ్రీశ్రీన్నాహఅబశ్రీశ్రీక సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ,, ఆహార కల్తీని తాము చిన్నపాటి నేరంగా చూడటం లేదని, ఇది ప్రజల ప్రాణాల మీదకు తెచ్చే 'హత్యాయత్నం'గానే పరిగణిస్తామని తేల్చిచెప్పారు. కేవలం రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులనే కాకుండా, కల్తీకి మూలమైన తయారీ కేంద్రాలపై దాడులు చేస్తామని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ల'ను రూపొందించి.. అమఅబశ్రీశ్రీలు చేస్తామఅబశ్రీశ్రీని తెలిపారు. ఆహార కల్తీ నియంత్రణలో క్షేత్రస్థాయి సవాళ్లు, చేపట్టాల్సిన చర్యలపై పోలీసు, ఆహార భద్రత అధికారులతో సీపీ సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు పలు సూచనలు చేశారు. వాటిని పరిగణనలోకి తీసుకుని.. కల్తీ నివారణకు ఎస్‌వోపీ రూపొందించి, అమలు చేస్తామని సీపీ స్పష్టం చేశారు. తనిఖీలు, నమూనాల సేకరణ, సీజ్ చేయడం, అరెస్టుల ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా పకడ్బందీగా వ్యవహరిస్తామన్నారు. వ్యాపారులు నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిందేనని సీపీ స్పష్టం చేశారు. కల్తీ కేసుల్లో పదే పదే పట్టుబడితే వారి వ్యాపార లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయిస్తామని వార్నింగ్ ఇచ్చారు. ప్రజారోగ్యానికి హాని తలపెట్టే కల్తీ మాఫియాపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే సమాచారం అందించేందుకు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి ప్రత్యేక వాట్సాప్ లేదా టోల్‌ఫ్రీ నంబర్‌ను తీసుకువస్తున్నట్లు సీపీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో అదనపు సీపీ (క్రైమ్స్) శ్రీనివాసులు, జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డెవిస్, డీసీపీలు శ్వేత, అపూర్వ రావు, రూపేష్, గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో పాటు ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ శివలీల, డీఎఫ్‌సీ (రిటైర్డ్) విజయ్ కుమార్, ఏఎఫ్‌సీలు బాల్ రాజు, ఆనంద రావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జగ్గా రెడ్డి, అన్ని జోన్ల డీసీపీలు, అదనపు డీసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

# భర్తను చంపేస్తానంటూ కత్తితో భార్య హల్‌చల్?



నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : వరంగల్ నడిబొడ్డున నిత్యం అత్యంత రద్దీగా ఉండే వరంగల్ చౌరస్తాలో ఒక మహిళ కత్తి పట్టుకొని చేసిన హంగామా కాసేపు హై టెన్షన్ కు గురిచేసింది, జువెలరీ షాప్ ముందు కత్తితో హల్ చల్ చేస్తూ ధర్నాకు దిగడంతో అక్కడు న్న వాళ్లు భయభ్రాంతులకు గురయ్యారు.భర్తను చంపేస్తానని బెదిరిస్తూ వెంట పడడంతో భర్త జువెలర్స్ షాపులో దాక్కున్నాడు బుధవారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ సిటీ లోని కొత్త వాడకు చెందిన శ్రీకాంత్ కు నర్సంపేటకు చెందిన జ్యోత్స్న కు 15 సంవత్సరాలు క్రితం వివాహం అయింది వీరికి వైష్టవీ (10) అనే కూతురు ఉంది, గత కొన్ని సంవత్సరాలుగా వైష్ణవి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని భర్త తనను వదిలేసి మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నా దని జ్యోత్స్న ఆరోపిస్తుంది, మరోవైపు జ్యోత్స్న మాన సిక పరిస్థితి బాగాలేదని శ్రీకాంత్, కూతురు వైష్ణవికి దూరం ఉంటూ విడాకులకు దరఖాస్తు చేసుకున్నాడు కోర్టులో కేసు నడుస్తుండగా ఈ క్రమంలో జోష్నా తన భర్త జువెలర్స్ షాపు ముం దు ఉన్నాదని తెలుసుకొని కత్తి పట్టుకొని భర్తను వెంటాడి చంపేస్తానంటూ హంగామా చేసింది. తన భర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తనను దూరం చేశాడని జోష్ణ ఆరోపిస్తుంది, సంఘ టన స్థలానికి చేరుకున్న పోలీసులు జోష్న, ఆమె మామ లింగమూర్తిను అదుపులోకి తీసుకున్నారు.



**భారతదేశ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రకాశవంతమైన చిహ్నంగా నిలిచే గుజరాత్‌లోని సర్దార్ సరోవర్ ఆనకట్టను ఈరోజు సందర్శించాను. నీటి భద్రతను నిర్ధారించడం, స్వచ్ఛమైన శక్తిని ఉత్పత్తి చేయడం మరియు ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేయడం ద్వారా ఈ ఆనకట్ట అనేక జీవితాలను మార్చింది. దీర్ఘకాలిక జాతీయ ఆసక్తితో మార్గనిర్దేశం చేయబడిన మౌలిక సదుపాయాలు లక్షలాది మందిని ఎలా ఉద్ధరిస్తాయో ఇది శక్తివంతమైన జ్ఞాపికగా నిలుస్తుంది.**

**- గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి**



## రాంపల్లి దళిత, బహుజన భూముల పై సర్కారు నిరంకుశత్వం

**::: బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి**

హైదరాబాద్, నవతరం: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో పేద వర్గాల భూములపై కాంగ్రెస్ సర్కారు కన్ను పడి ఆయా భూములను గుంజుకునే కుట్ర బుద్ధి తో ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు సుదర్శన్ రెడ్డి. బుధవారం నాగారం డివిజన్ రాంపల్లి గ్రామంలోని 388 సర్వే నెంబర్ లోని 150 కుటుంబాలు 70 సంవత్సరాలుగా పంటలు పండించి జీవనోపాధి పొందుతున్న భూములను గుంజుకుని సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పెట్టే చర్యలను ఖండిస్తూ అక్కడ నిరసన వ్యక్తం చేస్తున్న దళిత,బీసీ వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడడం జరిగింది. బాధితులతో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు ఫోన్లో మాట్లాడించి భరోసానివ్వడము, స్థానిక ఎమ్మార్వో కు ఈ చర్యలను మానుకొని పై అధికారులకు సరైన రిపోర్టు అందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా ఈ వర్గాల ప్రజలు ఆరుతడి పంటలు, వారి ద్వారా జీవనోపాధి పొందుతున్న అంశం అక్షర సత్యం, ప్రభుత్వం జనావాసాలకు దూరంగా ప్రభుత్వ భూములు లభ్యత ఉన్నటువంటి ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన సివరెజ్ ట్రీట్మెంట్ ప్లాంటును చుట్టూ ఇల్లులు నిర్మించుకున్న ప్రాంతంలో ఏర్పాటు చేయడం మతి లేని చర్య. ప్రభుత్వ రికార్డుల్లో నమోదయి శిష్యులు కూడా చెల్లించిన భూములకు ఇటీవల కాలంలో కొత్త చట్టాల పేరుతో వారికి భూముల్లో రికార్డులు నమోదు చేయకుండా కొత్త పాస్ బుక్కులు ఇవ్వకుండా ఈ భూములలను కాజేసే ప్రయత్నాలను ప్రభుత్వాలు చేస్తున్నాయి. ఇటువంటి దుర్మార్గపు చర్యలను బిజెపి పార్టీ ఖండిస్తుంది బాధితుల పక్షన అండగా ఉండి పోరాటం చేస్తాము అన్నారు.



## ఇందిరానగర్ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జేఎస్ఆర్

హుస్నాబాద్, నవతరం: హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు అంబాల రాజ్ కుమార్ తండ్రి అంబాల మొగిలి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేఎస్ఆర్ పరామర్శించారు. మొగిలి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మొగిలి ఆత్మకి శాంతి చేకూరాలని, భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. వీరి వెంట సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బూర్గుల రామారావు, పెంచికలపేట మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, చింతపల్లి మాజీ సర్పంచ్ రాజు, ఇందిరానగర్ మాజీ సర్పంచ్ ప్రసాద్, సంగ రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కొండాపూర్ బీఆర్ఎస్‌లో బారీ చేరికలు

శేరిలింగంపల్లి, నవతరం: కొండాపూర్ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి, అల్లాద్దీన్ పటేల్, గంగారం సంగారెడ్డి ల ఆధ్వర్యంలో కొండాపూర్ బి బ్లాక్ లోని లావణ్య, సంధ్య, కమల, లక్ష్మ, షిరిన్ బేగం, పావని, పద్మ, సరిత, రూప, సల్మాన్, దశరత్, చారీ, షాబోద్దీన్, షబ్బీర్ లు పార్టీ కండువా కప్పుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మిద్దెల మల్లారెడ్డి వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మత్తు పదార్థాలకు నో చెప్పాలి

**యువతే దేశ భవిష్యత్**

**మియాపూర్‌లో ఘనంగా యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్**





శేరిలింగంపల్లి, నవతరం: మియాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్‌వీ శేరిలింగంపల్లి నాయకులు రాజు యమలవలస మరియు వారి బీఆర్ఎస్‌వీ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వల్లా హరీష్ రావు, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, కిరణ్, శ్రీకాంత్, మాధాపూర్ డివిజన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, కె.ఎన్. రాములు, కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు అల్లావుద్దీన్ పటేల్, యశ్వంత్, రామకృష్ణ గౌడ్, నరేంద్ర యాదవ్, క్రాంతి కిరణ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ గారు మాట్లాడుతూ –"యువతే దేశానికి, రాష్ట్రానికి అసలైన సంపద. యువత తప్పుదారిలోకి వెళ్లకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయి. డ్రగ్స్‌కు బానిసైన సమాజానికి రేపటి రోజు ఉండదు."అని గట్టిగా హెచ్చరించారు. డ్రగ్స్, మత్తు పదార్థాల నుంచి యువత పూర్తిగా దూరంగా ఉండాలని, క్రీడల్లో పాల్గొని, శారీరక దృఢత్వం పెంచుకోవాలని, స్వీయాభివృద్ధి, విద్య, క్రమశిక్షణే యువత లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు."డ్రగ్స్‌తో నాశనం అయ్యే యువతను కాపాడటానికి బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడుతుంది. యాంటీ డ్రగ్స్ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ యువతను రక్షించే పార్టీ, యువతకు దిశానిర్దేశం చేసే పార్టీ"అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు, గడ్డం శ్రీనివాస్, సురేష్, వాకిటి శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, గంగాధర్ గౌడ్, మున్నా, బాలరాజ్, మజీద్, షేఖ్ జుబేర్, తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ర్యాలీ

హైదరాబాద్, నవతరం: డ్రగ్స్ కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ మత్తులో పడి యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మిద్దెల మల్లారెడ్డి అన్నారు. ప్రతీ ఒక్కరు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకుని దేశం బాగు కోసం కృషి చెయ్యాలని ఆయన కోరారు. డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యంతో పాటు అన్ని విధాలుగా నష్టం జరుగుతుందని మల్లారెడ్డి అన్నారు.




## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

హైదరాబాద్, నవతరం: సంక్రాంతి సెలవులను ప్రభుత్వం ఒక రోజు పొడిగించింది. ఈ నెల 15న సంక్రాంతి పండుగ ఉండగా మరుసటి రోజు శుక్రవారం 16వ తేదీన కనుమ రావడంతో ఆ రోజును ఐచ్ఛిక సెలవుగా ప్రకటించింది. ఈ మేరకు ఈ నెల పదో తేదీ నుంచి 16వ తేదీ వరకు పాఠశాలలకు సెలవులు వర్తిస్తాయని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ సోమవారం ఒక సర్క్యులర్లో స్పష్టం చేశారు. అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు తిరిగి 17వ తేదీన తెరుచుకోనున్నట్లు పేర్కొన్నారు.



## చిన్నారుల ప్రతిభను ప్రశంసించిన కేహెచ్ఆర్

కుత్బుల్లాపూర్, నవతరం: నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం 278 డివిజన్ పరిధిలోని ఏఎంఎస్ హై స్కూల్‌లో నిర్వహించిన ప్రీ ప్రైమరీ డే సెలబ్రేషన్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ సయ్యద్ రషీద్ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్నారుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్‌లో వారు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మొహమద్ లాయక్, మహేష్, అజయ్, శ్రీనివాసరావు, రవిచారి, సతీష్ బాబు, కామేశ్వరరావు, శైలేష్, రెహానా బేగం తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## క్యాలెండర్లు ఆవిష్కరించిన కేహెచ్ఆర్

కుత్బుల్లాపూర్, నవతరం: నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నవ తెలంగాణ, విశాలాంధ్ర న్యూస్ పేపర్ రూపొందించిన క్యాలెండర్‌ను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోలన్ జీవన్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవరెడ్డి, ఆలేటి శ్రీనివాస్, సంతోష్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, గురువారెడ్డి, సజ్జు ఖాన్, నయీమ్ , పద్మారావు, విజయ్, అబ్బు, తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రిడేషన్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన పళ్ల సూర్యప్రకాశరావు

నవతరం, అంబాజీపేట: డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ (ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) ఆక్రిడేషన్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన పళ్ల సూర్యప్రకాశరావు (బాబ్జి)ని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. అంబాజీపేటలో బాబ్జిని దుశ్శాలువాతో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వార్తా కథనాన్ని వెల్లడించే విలేకరి వృత్తి కత్తిమీద సాములాంటిదన్నారు. ప్రజాస్వామ్యంలో విలేకరి సేవలకు వెలకట్టలేనిదన్నారు. అనంతరం నూతనంగా అక్రిడేషన్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన బాబ్జిని ఎమ్మెల్యే సత్కరించి, అభినందించారు. బాబ్జి మాట్లాడుతూ తనకు అక్రిడేషన్ కమిటీలో సభ్యునిగా ఎన్నికయ్యేందుకు సహకరించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావు, కార్యదర్శి జి. ఆంజనేయులు, నేషనల్ ఎలయెన్స్ ఆఫ్ జర్నలిస్ కార్యదర్శి వాతాడా నవీన్రాజ్, రాష్ట్ర కోశాధికారి మట్టపరి శ్రీనివాస్, నాయకులు సమయమంతుల హరిప్రసాద్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాబ్జిని అబినందించిన వారిలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పబ్బినీడి రాంబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి పెదబాబు, మట్టపర్తి హరి, పత్తి దత్తుడు తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

## 14జనవరి 9వ తేది నుండి ఆన్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు జారీ

తిరుమల : భక్తుల సౌకర్యార్థం, పరిపాలనా అవసరాల దృష్ట్యా టీటీడీ శ్రీవాణి దర్శన టికెట్ల జారీ విధానంలో మార్పులు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు తిరుమలలో ఆఫ్లైన్ కౌంటర్ల ద్వారా జారీ చేస్తున్న టికెట్లను జనవరి 9 నుండి రోజువారి ఆన్లైన్ కరెంట్ బుకింగ్ విధానంలో కేటాయించనున్నారు. ఈ మేరకు తిరుమలలో రోజువారి విధానంలో ఆఫ్లైన్ ద్వారా జారీ చేస్తున్న 800 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్లైన్ ద్వారా రోజూవారి కరెంట్ బుకింగ్లోకి మార్చనున్నారు. ఈ టికెట్లను ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఆన్లైన్లో విడుదల చేసి, మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంచుతారు. టికెట్ పొందిన భక్తులు అదే రోజు సాయంత్రం 4 గంటలకు దర్శనానికి రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఒక్క కుటుంబానికి 1o3 సభ్యులు (మొత్తం నలుగురు) మాత్రమే టికెట్ బుకింగ్కు అనుమతి ఉంటుంది. టికెట్ల బుకింగ్ లో దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆధార్ ధృవీకరణ, మొబైల్ నంబర్ వంటి వివరాలు తప్పనిసరి. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వడ్ విధానంలో భక్తులు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. తద్వారా ఆఫ్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్ల కోసం భక్తులు క్యూలైన్ లో నిరీక్షించే సమస్య తొలగిపోతుంది. ఈ నూతన విధానాన్ని నెల రోజులపాటు ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. అదేవిధంగా రోజుకు 500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ అడ్వాన్స్ బుకింగ్ విధానంలో ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. మూడు నెలల అనంతరం ఈ విధానంపై సమీక్షించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. తిరుపతి విమానాశ్రయంలో ప్రతిరోజూ భక్తులకు ఆఫ్ లైన్ విధానంలో జారీ చేస్తున్న 200 టికెట్ల జారీ విధానం కూడా యథవిధిగా కొనసాగనుంది. అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని గమనించి భక్తులు తమ దర్శన ప్రణాళికలను రూపొందిచుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.



## గిర్నూర్ గ్రామ పంచాయతీని సందర్శించిన ఆడే గజేందర్

హైదరాబాద్, నవతరం: గిర్నూర్ గ్రామ సర్పంచ్ పూసల ప్రియాంక, ఉప సర్పంచ్ గోలెన్న రాజేందర్ ఆహ్వానం మేరకు గిర్నూర్ గ్రామ పంచాయతీని సందర్శించారు ఆడే గజేందర్. సర్పంచ్ పూసల ప్రియాంక ఆడే గజేందర్ ను శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, నందు కుమార్, మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్, పాక్స్ మాజీ డైరెక్టర్ గవ్వల రాజు యాదవ్, బొమ్మెత నర్సయ్య, సురేష్, గణేష్ జాదవ్, సూర్యవంశీ పండురంగ్, రాములు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు యండి సద్దాం, రాం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తిమ్మప్ప

కూకట్పల్లి, నవతరం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తిమ్మప్పను కూకట్పల్లి జర్నలిస్టులు నాగరాజ్ యాదవ్, మహేందర్ నాయక్, శ్రావణ్ లు మర్యాదపూర్వకంగా శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ట్రాఫిక్ నియంత్రణలో ఆయన అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, కూకట్పల్లి పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సిఐ తిమ్మప్ప తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నయని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, క్రమశిక్షణతో ట్రాఫిక్ నిర్వహణ చేపడుతున్నారని తెలిపారు. అనంతరం సిఐ తిమ్మప్ప ప్రజల సహకారంతో ట్రాఫిక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు.





**రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు వద్ద క్షేత్ర స్థాయి పర్యటనతో పనుల తీరును పరిశీలించాను. పోలవరం ప్రాజెక్టు సైట్ వద్ద మంత్రులు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించాను. కూటమి ప్రభుత్వంలో పనులను గాడిన పెట్టి వేగవంతం చేసిన కారణంగా ఇప్పటి వరకు ప్రాజెక్టులో 87 శాతం మేర సివిల్ పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులతో పాటు ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను 12 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించాను. 2027 డిసెంబర్ నాటికి అన్ని పనులు పూర్తి చేసి ప్రాజెక్టును వినియోగంలోకి తెచ్చి.....రైతన్నల సాగునీటి కష్టాలు తీరుస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో, పరస్పర సహకారంతో పోలవరాన్ని రాష్ట్రానికి వరంగా మారుస్తాం.**

**- నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి**

Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com